ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 22.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు సైప్రస్ అధ్యక్షుడు Nikos Christodoulides తో చర్చలు జరుపుతారు.
2. భారత్ కొనుగోలు చేయదలచినంత ఇంధనం అమ్మేందుకు అమెరికా సిద్ధంగా ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబీయో చెప్పారు.
3. 2019 లో 40 మంది crpf సిబ్బంది మరణానికి కారణమైన పుల్వామా ఉగ్రవాద దాడి సూత్రధారి Hamza Burhanను పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు.
4. ఐపీఎల్ క్రికెట్ లోనిన్న రాత్రి జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ను 89 పరుగుల తేడాతో ఓడించింది.

-----------------------------

**PM - CYPRUS PREZ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సైప్రస్ అధ్యక్షుడితో చర్చలు జరపనున్నారు. నిన్ననే న్యూఢిల్లీ చేరుకున్న Nikos Christo douli des క్రిస్టోడౌలిడెస్‌కు విమానాశ్రయంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రి అజయ్ తమ్టా ఘన స్వాగతం పలికారు. సైప్రస్ అధ్యక్షుడు ముంబైని కూడా సందర్శించారు. ఆయనతో పాటు సైప్రస్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి వచ్చింది.. క్రిస్టోడౌలిడెస్ సైప్రస్ అధ్యక్షుడి హోదాలో భారతదేశాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సైప్రస్ అధ్యక్షుడు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం

చేయడంపై చర్చలు జరుపుతారు. ఈ చర్చల్లో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, విద్య, సంస్కృతి, మొబిలిటీ, రక్షణ-భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిన్‌టెక్, ఆవిష్కరణలు పరిశోధనలు వంటి రంగాలు చేర్చబడ్డాయి. వీటితో పాటు బహుపాక్షిక వేదికలలో సహకారంతో సహా ప్రాంతీయ, ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై కూడా వారు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. ఈ చర్చల అనంతరం పలు ఒప్పందాలపై సంతకాలు చేసి, వాటిని పరస్పరం మార్చుకోనున్నారు. పర్యటనకు వచ్చిన గౌరవనీయులైన అతిథి కోసం ప్రధాని మోదీ ఈరోజు మధ్యాహ్నం విందు ఇవ్వనున్నారు. సైప్రస్ అధ్యక్షుడు ఈరోజు సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. గత ఏడాది జూన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైప్రస్‌లో జరిపిన చారిత్రాత్మక పర్యటన ముగిసిన ఏడాది లోపే ఈ సైప్రస్ అధ్యక్షుడి పర్యటన జరుగుతోంది, అంతకుముందు గత రెండు దశాబ్దాలలో ఒక భారతీయ ప్రధానమంత్రి సైప్రస్‌ను సందర్శించడం అదే మొదటిసారి. యూరోపియన్ యూనియన్ కౌన్సిల్‌కు సైప్రస్ ప్రస్తుతం అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతదేశం, సైప్రస్ దేశాల మధ్య కాలపరీక్షకు నిలిచిన అత్యంత సన్నిహిత భాగస్వామ్యం ఉంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇరు దేశాలు తమ 65 సంవత్సరాల దౌత్య సంబంధాలను పూర్తి చేసుకోనున్నాయి.

**NSD**

**--------------------------**

**MARCO RUBIO - INDIA ENERGY**

భారతదేశం ఎంత ఇంధనాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంటే, అంత ఇంధనాన్ని విక్రయించడానికి అమెరికా సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. హార్ముజ్ జలసంధి మూసివేత కారణంగా ఇంధన ధరలు పెరిగి భారతదేశం ప్రభావితం కావడంపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వీడన్, భారతదేశ పర్యటనలకు బయలుదేరే ముందు మయామిలో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. అంతేకాకుండా, భారతదేశాన్ని ఒక గొప్ప భాగస్వామిగా అభివర్ణించిన ఆయన, క్వాడ్ (Quad) కూటమి దేశాల మంత్రులను కలిసే

అవకాశం లభిస్తున్నందున తన ఈ పర్యటన ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.

**S/B – MARO RUBIO**

ఈ నెల 23 నుండి 26 వరకు రూబియో భారతదేశంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఆయన కోల్‌కతా, ఆగ్రా, జైపూర్ న్యూఢిల్లీలను సందర్శిస్తారు. ఈ నెల 26న క్వాడ్ సమావేశం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం కాగా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి మార్కో రూబియోతో పాటు ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్, జపాన్ విదేశాంగ మంత్రి మోటెగి తోషిమిట్సు హాజరుకానున్నారు.

**NSD**

**--------------------------**

**GOYAL- APO**

ఉత్పాదకత అనేది ఈనాడు కేవలం సమర్థతకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతిఘటనా శక్తి, ఆవిష్కరణలు సమగ్ర వృద్ధిని కూడా కలిగి ఉంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నొక్కి చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'ఏషియన్ ప్రొడక్టివిటీ ఆర్గనైజేషన్' (APO) పాలక మండలి 68వ సర్వసభ్య సమావేశ ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. సాంకేతికత, సుస్థిరత మారుతున్న ప్రపంచ పరిణామాలు ఆర్థిక వ్యవస్థలను పునర్నిర్మిస్తున్న తరుణంలో, APO యొక్క ఈ పరివర్తనాత్మక దశలో భాగస్వామ్యం వహించే అవకాశం భారతదేశానికి దక్కడం గర్వకారణమని గోయల్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో చేపట్టిన సంస్కరణలను ప్రస్తావిస్తూ.. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (PLI) పథకాలు పీఎం గతి శక్తి వంటి కార్యక్రమాలను ఉత్పాదకత ఆధారిత మార్పులకు నిదర్శనాలుగా ఆయన పేర్కొన్నారు.

**NSD**

**--------------------------**

**VAISHNAW – RAJASTHAN**

కేంద్ర రైల్వే, ఐటీ, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు నుండి రాజస్థాన్‌లో రెండు రోజుల పర్యటనను ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు అనేక కొత్త రైల్వే సౌకర్యాలను రాష్ట్రానికి అంకితం

చేయనున్నారు. రైల్వే మంత్రి ఉదయం 11 గంటలకు జోధ్‌పూర్ చేరుకుని, అక్కడ వివిధ రైలు సేవలను ప్రారంభిస్తారు. జోధ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో జరిగే ప్రధాన కార్యక్రమంలో, గతంలో కేవలం ఎనిమిది కోచ్‌లతో నడిచే జోధ్‌పూర్-ఢిల్లీ కాంట్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను 20 కోచ్‌లతో విస్తరించి ఆయన జెండా ఊపి ప్రారంభించనున్నారు. అంతేకాకుండా, సబర్మతి-జోధ్‌పూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను జైసల్మేర్ వరకు పొడిగించే కార్యక్రమాన్ని కూడా వైష్ణవ్ ప్రారంభిస్తారు. జైసల్మేర్‌లో కొత్తగా నిర్మించిన కోచ్ కేర్ కాంప్లెక్స్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రారంభిస్తారు.

**NSD**

**--------------------------**

**PULWAMA**

40 మందికి పైగా సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన 2019 పుల్వామా ఉగ్రదాడి సూత్రధారులలో ఒకడిగా భావిస్తున్న హంజా బుర్హాన్‌ను, నిన్న పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో హతమార్చారు. ముజఫరాబాద్‌లోని గోజ్రాలో ఉన్న ఒక ప్రైవేట్ సంస్థ ప్రిన్సిపాల్‌గా ఉన్న బుర్హాన్, నిన్న ఉదయం తన కళాశాల నుండి బయటకు వచ్చిన సమయంలో దుండగులు అతడిని లక్ష్యంగా చేసుకున్నారు.

**NSD**

**--------------------------**

**HC - RG KAR CASE**

ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్ 2024 ఆగస్టులో రాత్రి భోజనం సమయం నుండి ఆమె అంత్యక్రియల వరకు జరిగిన పరిణామాలపై దర్యాప్తు చేయడానికి సీబీఐకి చెందిన ముగ్గురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (SIT) ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. 2024 ఆగస్టు 9 రాత్రి ఆ యువ వైద్యురాలిపై ఆసుపత్రిలోనే అత్యాచారం  హత్య జరగడం రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వైద్య సమాజంలో తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ఆధారాలను ధ్వంసం చేశారని, ఉదంతాన్ని తక్కువ చేసి చూపించేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. నిన్న జస్టిస్ శంపా సర్కార్,

జస్టిస్ తీర్థంకర్ ఘోష్‌లతో కూడిన డివిజన్ బెంచ్, ఈ బృందానికి సీబీఐ జాయింట్ డైరెక్టర్ (ఈస్ట్) నాయకత్వం వహిస్తారని పేర్కొంది. కోర్టు ఉత్తర్వు వచ్చిన 48 గంటల్లోగా ఈ బృందంలోని మిగిలిన ఇద్దరు సభ్యులను నిర్ణయించనున్నారు.

**NSD**

**--------------------------**

**IRCTC**

2026-27 పర్యాటక సీజన్ కోసం అప్‌గ్రేడ్ చేసిన సరికొత్త 'గోల్డెన్ చారియట్' లగ్జరీ రైలును ప్రారంభిస్తున్నట్లు ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (IRCTC) ప్రకటించింది. ప్రయాణికుల కోసం ఇందులో మెరుగైన ఆన్‌బోర్డ్ వసతులతో పాటు పలు ప్రమోషనల్ ఆఫర్లను కూడా ప్రవేశపెట్టింది. దక్షిణ భారతదేశపు సంపన్న సాంప్రదాయ వారసత్వాన్ని  అందమైన ప్రకృతి దృశ్యాలను ప్రతిబింబించేలా పేరుగాంచిన గోల్డెన్ చారియట్ రైలు, ఆధునిక సౌకర్యాలతో సరికొత్త రూపంలో తిరిగి వస్తోందని ఐఆర్‌సీటీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**--------------------------**

**IMD WEATHER**

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్  విదర్భ ప్రాంతాలలో రేపటి నుండి తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ (IMD) రెడ్ అలర్ట్ జారీ చేసింది, ఈ పరిస్థితి ఈ వారం అంతటా కొనసాగనుంది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్  తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉండే అవకాశం ఉంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ తెలంగాణ రాష్ట్రాలలో రేపటి నుండి ఈ వారాంతం వరకు వడగాల్పులు వీచే అవకాశం ఉంది.

**NSD**

**--------------------------**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 89 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. గుజరాత్

టైటాన్స్ నిర్దేశించిన 230 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ 13.4 ఓవర్లలో కేవలం 140 పరుగులకే కుప్పకూలింది. ఈరోజు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాత్రి 7.30 గంటలకు జరిగే మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

**NSD**

**-------------------------**

Prime Minister Narendra Modi will hold talks with President of in New Delhi today. Mr Christodoulides arrived in New Delhi yesterday. He was received by Union Minister of State for Road Transport and Highways Ajay Tamta at the Airport. He also visited Mumbai. He is accompanied by a high-level delegation comprising Minister of Foreign Affairs Dr. Constantinos Kombos, Minister of Transport, Communications and Works Alexis Vafeades, senior officials and business leaders. This is the first visit of President Christodoulides to India in his current capacity. "Prime Minister Narendra Modi and the President of Cyprus will hold discussions on further strengthening bilateral cooperation in various areas of mutual interest. The areas include trade, investment, technology, education, culture, mobility, defence and security, Artificial Intelligence, FinTech, innovation and research. They will also exchange views on issues of regional and global importance including cooperation in multilateral fora. Several agreements will be signed and exchanged after the talks. Mr Modi will host a luncheon in honour of the visiting dignitary. The President of Cyprus will meet President Droupadi Murmu at Rashtrapati Bhavan today evening. The visit of the President of Cyprus is taking place within a year of the historic visit of Prime Minister Narendra Modi to Cyprus in June last year, which was the first visit by an Indian Prime Minister to Cyprus in over two decades. This visit also assumes added significance in view of Cyprus' ongoing Presidency of the Council of the European Union. India and Cyprus share close and time-tested partnership. The two countries will mark 65 years of diplomatic relations in February next year.

**MARCO RUBIO - INDIA ENERGY:** US Secretary of State Marco Rubio

has said that the US is ready to sell as much energy as India is willing to buy. He said this while responding to a question about India being affected by high energy prices due to the closure of the Strait of Hormuz. The Minister said this in the interaction with reporters in Miami, as he embarked on the trip to Sweden and India. He also described India as a great partner and said his visit is important as it would give him an opportunity to meet with ministers from the Quad nations. Rubio will be in India from 23rd to 26th of this month and will visit Kolkata, Agra, Jaipur and New Delhi. The Quad meeting is planned for 26th of this month, and it is scheduled to be attended by Rubio, Australian Foreign Minister Penny Wong and Japanese Foreign Minister Motegi Toshimitsu, with External Affairs Minister S Jaishankar presiding over it. Mr. Rubio's visit to Kolkata will be the first by a US Secretary of State in almost 14 years. US Secretary of State Hillary Clinton visited Kolkata in 2012.

**GOYAL- APO:** Union Minister for Commerce and Industry Piyush Goyal has emphasised that productivity today extends beyond efficiency to include resilience, innovation, and inclusive growth. Addressing the inaugural session of 68th Session of the Governing Body Meeting of the Asian Productivity Organization (APO) in New Delhi today, Mr Goyal highlighted that India was honoured to contribute during a transformative phase for the APO, where technology, sustainability, and changing global dynamics were reshaping economies. Highlighting country's reforms under leadership of Prime Minister Narendra Modi, he noted initiatives such as Make in India, Startup India, Skill India, the Production Linked Incentive Schemes and PM Gati Shakti as examples of productivity-driven transformation, while reaffirming India's commitment to regional cooperation, sustainable development and future-ready growth through the APO.

**VAISHNAW – RAJASTHAN**: Union minister for Railways, IT and

Information and broadcasting, Ashwini Vaishnaw will begin a two-day visit to Rajasthan today. During the visit, he will participate in several programmes and dedicate a number of new railway facilities to the state.The Railway Minister will arrive in Jodhpur at 11 a.m., where he will inaugurate various rail services. At the main function at Jodhpur Railway Station, he will flag off the 20-coach Jodhpur-Delhi Cantt Vande Bharat

Express, which was earlier operating with only eight coaches. Mr. Vaishnaw will also inaugurate the extension of the Sabarmati-Jodhpur Superfast Express up to Jaisalmer. He will further inaugurate the newly built coach care complex in Jaisalmer through video conferencing.

**HC - RG KAR CASE:** The Calcutta High Court has ordered setting up a three-member special investigation team (SIT) of the CBI to probe the developments from the time the RG Kar Medical College's trainee doctor had dinner on the ill-fated night of August 2024 to her cremation. The young medic was raped and murdered in the hospital on the night of August 9, 2024, which caused an uproar in the state as well as among the doctors' community across the country. There have been allegations that evidence was destroyed and attempts were made to downplay the incident in its immediate aftermath. A division bench comprising Justices Shampa Sarkar and Tirthankar Ghosh yesterday said the CBI's joint director, east, will head the team. The other two members of the team would be decided within 48 hours of the court's order.

><><>

Hamza Burhan, believed to be one of the masterminds behind the 2019 Pulwama terror attack that claimed the lives of over 40 CRPF personnel, was killed yesterday when unknown gunmen opened fire on him in Pakistan-occupied Jammu and Kashmir (PoJK). Burhan alias Arjumand Gulzar Dar alias Doctor, a commander of the Al Badr terror group, was designated as a terrorist by India in April 2022 for his involvement in a series of terror acts in Jammu and Kashmir. He had been living undercover as a teacher in PoJK following the Pulwama attack. According to local police, Burhan, a principal of a private college in Gojra, Muzaffarabad, was targeted when he came out of his college yesterday morning. The attackers fired multiple shots at close range.

Indian Railway Catering and Tourism Corporation (IRCTC) has announced the launch of the upgraded Golden Chariot Luxury Train for the 2026-27 tourist season, introducing enhanced onboard amenities and promotional offers for travellers. In a statement, IRCTC said that the Golden Chariot, known for showcasing the rich cultural heritage and scenic landscapes of South India, returns in a refreshed form combining traditional elegance

with modern comforts.

**EVE- IMD WEATHER**: India Meteorological Department (IMD) has issued a red alert for heat wave to severe heat wave conditions over Uttar Pradesh, Madhya Pradesh and Vidarbha for tomorrow, and it will continue this week. Similar conditions are likely to prevail over Delhi, Haryana, Chandigarh and Coastal Andhra Pradesh. According to the Met Department, Bihar, Chhattisgarh, Jharkhand, Odisha, Punjab, Rajasthan, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana are likely to experience heat wave conditions from tomorrow till this weekend.

In IPL Cricket, Gujarat Titans defeated Chennai Super Kings by 89 runs at the Narendra Modi Stadium in Ahmedabad last night. Chasing a target of 230 runs set by Gujarat Titans, Chennai Super Kings were bundled out for just 140 runs in 13.4 overs. Today, Sunrisers Hyderabad will take on Royal Challengers Bengaluru at the Rajiv Gandhi International Stadium, in Hyderabad at 7.30 PM.